
ప్రజాశక్తి
మంగళవారం 9 డిసెంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు






కారుణ్య నియామక పత్రాలు అందజేత



ప్రజాశక్తి-నెల్లూరు: కారుణ్య నియామకం ద్వారా ముగ్గురికి ఉద్యోగావకాశాలు కల్పిస్తూ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఉత్తర్వులను అందించారు. తిక్కన ప్రాంగణంలో సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వివిధ శాఖలలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ముగ్గురికి ఉత్తర్వులను కలెక్టర్ అందించారు. షేక్ అమిత్, కె. చందు లకు రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్‌గా, ఎస్. నాని కు పంచాయతీరాజ్ శాఖలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా, యు. హరీష్ కుమార్ కు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌గా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగాలు కల్పిస్తూ నియామక ఉత్తర్వులు అందించారు. విధుల పట్ల అంకితభావంతో ఉద్యోగబాధ్యతలను నిర్వర్తించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఒ విజయ్ కుమార్, కలెక్టరేట్ ఏఓ తుమ్మా విజయకుమార్ పాల్గొన్నారు.

ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ


కలెక్టర్‌కు అర్జీ సమర్పిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న అనంతసాగరం నాయకులు


మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంగయ్య


మాట్లాడుతున్న డ్రగ్స్ వ్యతిరేకపోరాట కమిటీ

ప్రజాశక్తి-నెల్లూరు

కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయకుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీధర్‌రెడ్డి, డి.పి.ఒ. వసుమతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు రఘు రామారావు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్దేశ గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేక పోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మండల స్థాయి అధికారులు హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతోపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం కలెక్టర్ పంచాయతీరాజ్ శాఖ యస్.ఈ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పాతిక సంవత్సరాలలో పూర్తి చేసుకున్న సందర్భంగా కలెక్టర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి
డ్రగ్స్ వ్యతిరేక పోరాట కమిటీ

డ్రగ్స్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పెంచలయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని, పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ గంజాయి బ్యాచ్ పెంచలయ్యను హత్య చేశారని, యువత మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. పెంచలయ్య స్థానిక ఆర్డీటి కాలనీలో యువతను సమీకరించి పోరాటం నిర్వహించారని గుర్తు చేశారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి, సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం, అలాగే ఆరు ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్ బి, గిరిజన సంఘం నాయకులు కే పెంచలయ్య, దళిత మహాసభ నాయకులు నక్క రమణయ్య, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి జి శేషయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎవి రమణ, మహిళా సమైక్య జిల్లా నాయకురాలు వినోద్ పాల్గొన్నారు.

ఇళ్లపై హైటెన్షన్ విద్యుత్ వైర్లు తొలగించాలి

అనంతసాగరం మండల కేంద్రంలో నివసిస్తున్న 120 గిరిజన కుటుంబాలకు సొంత భూములు మంజూరు చేయాలని, గిరిజనుల ఇళ్లమీద ఉన్న విద్యుత్తు హై టెన్షన్ వైర్లను తొలగించి ఆ కుటుంబాలకు భద్రత కల్పించాలంటూ అనంత సాగరం మండలం సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో ఛలో కలెక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎస్కె అన్వర్‌బాషా మాట్లాడుతూ గిరిజనులకు ఎస్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు,చేపలు పట్టేందుకు వలలు, చేతి వృత్తిదారులకు పనిముట్లు, ఇళ్ల మధ్యలో ఉన్న చెక్ డ్యాంలను తొలగించాలని కోరుతూ జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు.

సంగం-నెల్లూరు కాలువపై ఆక్రమణలు తొలగించాలి
ఏపి రైతు సంఘం డిమాండ్

సంగం బ్యారేజీ నుంచి నెల్లూరు నగర చెరువుకు నీటిని అందజేసేందుకు ఏర్పాటు చేసిన సంగం-నెల్లూరు కాలువకు సంబంధించిన ప్రాంతం పూర్తిగా ఆక్రమణకు గురైంది. ఈ నేపథ్యంలో ఆ కాలువ పూడిక తీసేందుకు వీలు లేకపోవడం వల్ల ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పంట పొలాలు నీట మునిగాయని, జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే ఆ ఆక్రమణలు తొలగించి పంట కాలువ పూడిక తీతకు చర్యలు తీసుకోవాలని ఏపి రైతు సంఘం డిమాండ్ చేసింది. పంట కాలువల్లో గుర్రపుడెక్క పెరిగిన కారణంగా నీరు ప్రవాహం ఆటంకం కలిగిస్తుందన్నారు. ఈ కాలువకు పూడిక తీసేందుకు వీలు లేకపోవడంతో సింగ పేట, దగదర్తి, మహమ్మదాపురం, తాటిపర్తి, విరువూరు, వెలికంటిపాళెం, గొల్లకందుకూరు, కొత్తవెల్లం టి.నజ్జాపురం, మోపూరు గ్రామాలకు చెందిన వందల ఎకరాల పంట నీట మునిగిపోయిందన్నారు. కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, కోశాధికారి జి.రమేష్, వి.భాస్కర్ పలువురు రైతులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు నిర్వహించాలి

బుజబుజ నెల్లూరులోని వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం 25వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి ప్లాంట్‌ను మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సోమవరపు వెంకయ్య, తిరుపాలు, టి. వెంకయ్య, శ్రీనివాసులు, నారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు


మాట్లాడుతున్న ఎస్ఇ కె.రాఘవేంద్ర

ప్రజాశక్తి-నెల్లూరు

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకొని డిసెంబర్ 14 నుంచి 20 వరకు ఆంధ్రప్రదేశ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఇ కె.రాఘవేంద్ర తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్ ఐఏఎస్ ఆదేశాల మేరకు, జిల్లాలోని ఐదు డివిజన్లలో నెల్లూరు టౌన్, నెల్లూరు రూరల్, కోవూరు, కావలి, ఆత్మకూరు డివిజన్ లలో విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహిం చామన్నారు. ఈ పోటీలను ప్రభుత్వ పాఠశా లల 9, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించారు. ప్రతి డివిజన్ నుండి గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు తీసుకువచ్చి నేడు విద్యుత్ భవనంలోని స్కాడా కార్యాలయంలో సర్కిల్ లెవల్ కాంపిటీషన్స్ నిర్వహించారు. విద్యాశాఖ నిపుణుల పర్యవేక్షణలో, విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. వక్తృత్వం పోటీల్లో జిల్లా స్థాయిలో దర్గామిట్ట ప్రాంతంలోని జడ్‌పి హెచ్‌ఎస్ బాలుర పాఠశాల విద్యార్థి కె.బ్రహ్మనిఖిల్ మొదటి స్థానం, క్విజ్ విభాగంలో వరిగొండ ప్రాంతానికి చెందిన 9వ తరగతి విద్యార్థిని ఈ.దాత్రిసాయి, కే.మోక్షిత, కావలికి చెందిన 9వ తరగతి విద్యార్థిని జి. రూపిక,షేక్ సనీల, గెలుపొందారు. ఈ విద్యార్థుల విజేత బ ృందం త్వరలో తిరుపతిలో జరగనున్న పోటీల్లో పాల్గొంటారన్నారు. ఏపిఎస్‌పిడిసిఎల్ పరిధిలోని తొమ్మిది జిల్లాల నుండి మొత్తం తొమ్మిది టీమ్స్ హాజరౌతారని, గెలుపొందిన విద్యార్థులకు సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్ ఐఏఎస్ స్వయంగా అవార్డులు ప్రదానం చేయ నున్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ (టెక్నికల్) బాలచంద్ర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టౌన్) శ్రీధర్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (కావలి) బెనర్జీ, విద్యా శాఖ తరపున డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎస్‌వి. నాయక్, మండల విద్యాశాఖాధికారులు మురళీధర్, హేమసుందర్, హెడ్మాస్టర్స్ శ్రీనివాస రావు, జుల్ఫికర్ ఆలీ, క ష్ణారెడ్డి, న్యాయ లు సుధీర్, తాతాచార్యులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు సతీష్, మధు, నాయక్, అశోక్, సునీల్,కిరణ్, అసిస్టెంట్ ఇంజినీర్లు నరసింహారావు, తిరుపతయ్య, పర్సనల్ ఆఫీసర్ సురేష్, విద్యుత్ శాఖ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఉలవపాడు:

కూటమి ప్రభుత్వం, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ సోమవారం వైస్సార్సీపీ ఆధ్వర్యంలో మండలంలోని ఆత్మకూరు గ్రామ పంచాయతీలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు వైస్సార్సీపీ మండల అధ్యక్షుడు నన్నం.పోతురాజు, జిల్లా నాయకులు అమ్మన బ్రోలు బ్రహ్మయ్య, మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ దస్తగిరి సాహెబ్, మండల నాయకులు మానం సుబ్బారావు, దాసరి రాము, స్థానిక అంబేద్కర్ నగర్ నాయకులు చిరుతోటి ఆదిశేషు, చిరుతోటి హనుమంతరావు, చిరుతోటి సుబ్బారావు మెండా లింగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

12న మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు: గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల యువత తమ బంగారు భవిష్యత్తును చే జేతులారా నాశనం చేసుకుంటున్నారని, ఇటీవల జిల్లాలో శాంతి భద్రతలు క్షీణించి పోయి గంజాయి మత్తులో హత్యలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్ సేవించడం వల్ల కలిగే అనర్ధాలు, అనారోగ్యం తదితర అంశాలపట్ల యువతకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 12వ తేదీన కస్తూర్బా కళాక్షేత్రంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ కమిటీ సభ్యులు తెలిపారు. కొంత మంది మాఫియాగా ఏర్పడి జిల్లాలో గంజాయి, డ్రగ్స్ అక్రమ వ్యాపారం చేసుకుంటూ యువతను నేరస్వభావానికి అలవాటు చేస్తున్నారు.కళాశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని గంజాయి మాఫియా తమ వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచి గంజాయి స్మగ్లింగ్ వైపు అడుగులు వేయించి వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేస్తున్నారన్నారు. ఈ సదస్సుకు హాజరు కావాలని జనవిజ్ఞాన వేదిక కమిటీ సభ్యులు కలెక్టర్ హిమాన్షు శుక్లాను కలిసి కోరారు. అదే విధంగా ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్లను సైతం ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఈ సదస్సుకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలల విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ అధ్యక్షులు ఎం.వి.చలపతి, ప్రధాన కార్యదర్శి ఎ.విజయకుమార్, డాక్టరు శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.




యూరియాకు పరిమితి..ఇదెక్కడి చోద్యం..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ఏ రాష్ట్రంలో లేనివిధంగా, చంద్రబాబు ప్రభు త్వం యూరియా కు పరిమితి విధించి రైతులను ఇబ్బం దులకు గురి చేసిందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రె డ్డి ధ్వజ మెత్తారు. సోమవారం ఆయన మండలంలోని పాపిరెడ్డిపాళెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూ టమి ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందంటూ మండి పడ్డారు. కూటమి ప్రభుత్వ అసమర్ధత వల్ల రైతులు యూరియా బస్తా కోసం రూ.850- రూ.900లు ఖర్చు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. దిత్వా తుపాన్ ప్ర భావంతో కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు, రై తుల పొలాలు జలమయమై నారుమళ్ల పూర్తిగా దెబ్బ తిన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రై తులు పడుతున్న కష్టాలను చూస్తుంటే కళ్ల వెంబడి నీ ళ్లు వస్తున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. రై తులు పడుతున్న కష్టాలను పట్టించుకోకుండా కూటమి నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఉప్పల శంకరయ్య గౌడ్, తలమంచి సురేం ద్ర బాబు, జెడ్పిటీసి శేషమ్మ, ఎంపీటీసీ రాయపు శీన య్య, ఎంబేటీ సంధ్యారాణి, ఈశ్వరయ్య, రైతులు పాల్గొన్నారు.



విద్యుత్ తీగల తొలగింపు



ప్రజాశక్తి - లింగసముద్రం: గ్రామంలోని నివాసాలపై ప్రమాదకరంగా ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లను ఎట్టకేలకు తొలగించారు. మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో సుమారు పది ఇళ్లపై 11 కేవీ విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. విద్యుత్ తీగల వల్ల గ్రామంలో పలుమార్లు ప్రమాదాలు కూడా చోటు చేసుకున్నాయి.మేకలు, గొర్రెలు కూడా చనిపోయాయి. నూతనంగా ఇల్లు నిర్మించుకోవాలన్నా విద్యుత్ తీగల వల్ల కట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది.దీనివల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించారు. ఆయన విద్యుత్తు తీగలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు.దీంతో లైన్ మార్చాలంటే ఖర్చు అవుతుందని అధికారులు చెప్పడంతో విద్యుత్ తీగల తొలగించేందుకు అవసరమైన నిధులను పంచాయతీ నుండి విడుదల చేయించేలా చొరవ తీసుకున్నారు.దీంతో పంచాయతీ నుండి నిధులు మంజూరు



అవగానే విద్యుత్ అధికారులు ఇళ్లపై ఉన్న విద్యుత్ తీగలను తొలగించి ఊరు బయట నుండి విద్యుత్తు లైన్ ను లాగారు.దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎంఎల్ఏ నాగేశ్వరరావు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యుత్ తీగలు తొలగించేలా చేసినందుకు గ్రామస్తులు ఆయనకు, విద్యుత్ శాఖ ఏడీఈ విజయ్ బాబు, డిఇ వీరయ్య, ఏఈ ఫిరోజ్, పంచాయతీ కార్యదర్శి మాధవరావు,విద్యుత్ సిబ్బందికి గ్రామస్తులు కతజ్ఞతలు తెలియజేశారు.



మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు


మున్సిపల్ కార్మికులపై చిన్నచూపు

-అధికారులకు..పాలకులకు నిర్లక్ష్యం తగదు..

ప్రజాశక్తి-నెల్లూరు: నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ మున్సిపల్ కార్మికులకు గత 14 రోజుల సమ్మె కాలం వేతనాలు చెల్లించాలని, 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నగరపాలక సంస్థ కమిటీ ఆధ్వర్యంలో గడిచిన 35 రోజులుగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు అయినా లేదని ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు అన్నారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయం ముందు కార్మికుల ధర్నా శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఏ ఒక్క సమస్య పరిష్కరిం చూపడం లేదన్నారు. గడిచిన 35 రోజుల నుంచి గత సమ్మె కాలంలో కార్మికులకు, పాలకులు, అధికారులు చేసిన హామీ అమలు చేయాలని కోరుతున్నా కనీసం ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మున్సిపల్ కార్మికుల పట్ల అధికారులు ఇంత నిర్లక్ష్యం వహించడం న్యాయం కాదన్నారు. 60 సంవత్సరాలు నిండిన మున్సిపల్ కార్మికులను ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం అర్ధాంతరంగా రిటైర్మెంట్ చేసి ఉద్యోగాలు తొలగించడం జరిగింది. గత 20, 30 సంవత్సరాల నుండి వారి పని చేస్తున్న ఒక్క రూపాయి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించకుండా అర్ధాంతరంగా ఉద్యోగాలు నుండి తొలగించడం దారుణమన్నారు. అదేవిధంగా చనిపోయినటువంటి కార్మికులు కు ఎక్స్‌గ్రేషియా చెల్లించడం లేదు. వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు. గత 14 రోజుల సమ్మె సందర్భంగా సమ్మె కాలం జీతాలు చెల్లిస్తామని రూరల్ ఎమ్మెల్యే నగరపాలక సంస్థ కమిషనర్ గారు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో చర్చించి హామీ ఇవ్వడం జరిగింది. మూడు నెలలు గడుస్తున్న ఇంతవరకు సమ్మె కాలం జీతం చెల్లించలేదు. కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రధానమైనటువంటి ఈ మూడు డిమాండ్స్ ను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మట్టిపాటి శ్రీనివాసులు,పలువురు కార్మికులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు : ఈ నెల12,13,14 తేదీల్లో మూడు రోజుల పాటు తిరుపతి జిల్లాలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి.నరేంద్ర పేర్కొన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ లోని రామచంద్రారెడ్డి భవన్‌లోని జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నగరంలో గంజాయికి వ్యతిరేకంగా పోరాడిన అరాచక శక్తుల చేతిలో దారుణంగా హత్యకు గురికావడం ఎంతో భాదకరమన్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ, గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల నిర్మూలన కోసం నిడ్రగ్స్, గంజాయి అంతం - ఎస్ఎఫ్ఐ పంతయ అనే నినాదంతో, పెంచలయ్య ఆశయ సాధనకై పోరాటాలు, అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నదన్నారు. డిసెంబర్ 11వ తేదీన పెంచలయ్య జ్యోతిని రాష్ట్ర మహాసభలకు తీసుకెళ్లే జాతా విఆర్‌సి సెంటర్ వద్ద ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు, ఆ ప్రారంభ సభలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్పొరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అర్థం, జి. విష్ణు, జిల్లా కమిటీ సభ్యులు సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

న్యాయం చేయండి సారూ..

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: తమ స్థలం ఆక్రమించిన ఆక్రమణదారుల పై అధికారులు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని, బట్వాడి పాలెంకు చెందిన గుర్రం ప్రభాకర్ రావు కోరారు. స్థానిక జర్నలిస్టు భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ప్రాంత హరిజనవాడలో, 1997 సంవత్సరంలో ప్రభుత్వం పట్టాలు ఇచ్చి ఉన్నారని తెలిపారు. సర్వే నెంబర్ 513 లో తమ పెద్దల ద్వారా స్థలం, తమకు సంక్రమించిందని తెలిపారు. ఆ స్థలంలో తాము కొంత భాగం నివాసం ఉంటున్నామని తెలిపారు. ఆక్రమణదారులు తమ స్థలాన్ని పట్టాలను సృష్టించుకుని ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఆక్రమణదారులు తమ స్థలంలో కట్టడాలను నిర్మిస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు తమ సమస్యపై విచారణ జరిపి, ఆ ఆక్రమణదారులు నిర్మిస్తున్న కట్టడాలను తొలగించి తమకు న్యాయం చేయాలని కోరారు.

'ఎంబేటి'కి సన్మానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ కోఆర్డినేటర్ చౌహాన్ లక్ష్మణ్ సింగ్ జిల్లా సెక్రటరీ ఎంబేటి వెంకటేశ్వర్లు ను సన్మానించారు. సోమవారం చౌహాన్ లక్ష్మణ్ సింగ్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అసోసియేషన్ అభివృద్ధి కోసం సూచనలు చేశారు. అసోసియేషన్‌ని మరింతగా అభివృద్ధి చేయాలని తెలిపారు. ఇందుకోసం అర్హత గల కార్యకర్తలను అసోసియేషన్ లో చేర్చుకోవాలని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందివ్వాలని సూచించారు.

పిచ్చిమొక్కలు తొలగించరూ..

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: మండలంలోని కాకర్ల వారి పాలెం లో విద్యుత్ స్తంభాలకు తుప్పలు అల్లుకొని ప్రమాదకరంగా మారాయి అయినప్పటికీ సంబంధిత విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. స్తంభాలకు అల్లుకున్న తుప్పుల వలన ఏ క్షణంలోనైనా ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. అటువైపు వెళ్లే పశు పోషకులు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని బిక్కుమంటున్నారు. తుప్పులు వలన విద్యుత్ స్తంభాలు కనిపించక అటువైపు వెళ్లే మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న తుప్పులను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



'దిత్వా' బాధితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : దిత్వా తుపాన్ బాధితులను ఆదుకోవాలని సిపిఎం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తాహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సంద ర్భంగా సిపిఎం మం డల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజాలు మాట్లాడుతూ దిత్వా తుపాను కారణంగా పనులు లేక నష్టపోయిన గిరిజనులకు ప్రభుత్వం ఇస్తానన్న ఆర్థిక సాయం, నిత్యవసరాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతు సంఘం మండల కార్యదర్శి చింతా రామసుబ్బయ్య అధ్యక్షులు మోచర్ల రాధయ్య మాట్లాడుతూ దిత్వా తుపాను కారణంగా వందల ఎకరాల్లో నారుమడులు మునిగాయి. కార్యక్రమంలో బండి శౌరి, చిన్న అబ్బయ్య, గిరిజన సంఘం నాయకులు, గిరిజనులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లును, సామాజికవేత్త, న్యాయవాది ఇర్ల వెంకటరమణయ్య కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన ల్యాండ్ రీ సర్వేలో లోపాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఆ లోపాలతో పాల రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో న్యాయవాది జొన్నాడ విజయ్ కుమార్, రాములు, హేమంత్ పాల్గొన్నారు.

హత్యకేసులో ఏడుగురుకి జీవిత ఖైదు

ప్రజాశక్తి-నెల్లూరు

అనంతసాగరం మండల పరిధిలోని పికెపాడు గ్రామంలో పంచాయతీ కుళాయి వద్ద చోటు చేసుకున్న చిన్నపాటి వివాదం చిలికి చిలికి గాలివానలా మారి చివరకు సింగమల రమణమ్మ అనే మహిళ హత్యకు గురైంది. ఈ ఘటనపై మృతురాలి బావ నారయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

8వ అడిషినల్ కోర్టు న్యాయమూర్తి ఎం.ఎ సోమశేఖర్ ఇచ్చిన తీర్పు మేరకు వద్దిబోయిన వెంకటేశ్వర్లు, వద్దిబోయిన రత్నయ్య, వద్దిబోయిన సుబ్బారెడ్డి, వద్దిబోయిన సుధాకర్‌రెడ్డి, కేసరి వెంకటేశ్వర్లు, కలువాయి యర్రారెడ్డి, నాగులకంటి రమణరెడ్డి అను ఏడుగురు ముద్దాయిలకు జీవిత ఖైదు రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించారు. కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాత కక్షలు మనసులో పెట్టుకొని, మృతురాలిని ఇనుప రాడ్‌తో తలపై 8 మంది ముద్దాయిలు కొట్టగా మృతి చెందినట్లు, బావ నారయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమశిల స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేశారు. తగిన సాక్ష్యాలతో నిందితులను కోర్టుకు హాజరు పరిచారు. కేసుకు సంబంధించి తగిన సాక్ష్యాలను పోలీసులు కోర్టుకు హాజరు పరచగా ప్రాసిక్యూషన్ వారు తమ వాధనలతో నేరం రుజువు కావడంతో సోమవారం తీర్పును వెల్లడించారు.ఈ కేసును అప్పటి ఆత్మకూరు సిఐ ఎండి.కె. అల్తాఫ్ హుస్సేన్ దర్యాప్తు చేసి ఛార్జి షీటు దాఖలు చేయగా, ప్రస్తుతం ఉన్న ఆత్మకూరు సిఐ జి. గంగాధర్ సాక్ష్యాలను సేకరించి కోర్టుకు హాజరు పరిచారు. ఈ కేసు వాదించడంలో ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరినీ జిల్లా ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల అభినందించారు.

శాంతి భద్రతలను కాపాడాలి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ కృషి చేయాలని , వైసిపి కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్‌పై అన్యాయంగా ఓపెన్ చేసిన రౌడీషీట్‌ను ఎత్తివేయాలని వైసిపి నగర ఇన్‌ఛార్జి, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, రూరల్ ఇన్‌ఛార్జి ఆనం విజయకుమార్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్‌పి డాక్టరు అజిత వేజండ్లను కలిసి ఈ మేరకు వైసిపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, పట్టపగలే అల్లరి మూకలు హత్యలకు తెగబడుతున్నారని, చిన్న కారణాలతో హత్యలు చేసి ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారన్నారు. నగరం ప్రశాంతంగా మారేందుకు వైసిపి మొదటి నుంచే పోరాటం చేస్తోందని, డ్రగ్స్ తీసుకొని నేరాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరినట్లు తెలిపారు. ప్రతిపక్ష నేతలపై రాజకీయ కక్షతో కేసులు పెడితే ఊరుకోబోమని హెచ్చరించారు. పార్టీ కోసం కృషి చేస్తున్న బొబ్బల శ్రీనివాస్ యాదవ్‌పై కేవలం 307 కేసు ఆధారంగా రౌడీషీట్ ఓపెన్ చేయడం తగదని, ఇది కుటుంబానికి మనోవేదన కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎస్‌పికి వివరించగా, ఆమె క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

హాస్పిటల్ స్థలాలను పరిరక్షించండి

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని క్రిస్టియన్ స్కూల్స్‌ను, అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని నెల్లూరు బాప్టిస్ట్ ప్రాపర్టీస్ ప్రొటెక్షన్ ఫోరం కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఎన్‌బిపిపి ఫోరం చైర్మన్ కోలా రూబెన్ మాట్లాడుతూ బాప్టిస్ట్ క్రైస్తవ ఆస్తులను క్రయవిక్రయాలు జరిపేందుకు ఎవరికీ ఏ సంస్థకు అధికారాలు లేవని మద్రాస్ హైకోర్టు 124/94 ద్వారా సంచలనాత్మక తీర్పు ఇచ్చిందన్నారు. అడ్వకేట్ లోకనాథం మాట్లాడుతూ కోర్టు తీర్పు ప్రకారం సి ఏ ఎం, ఏబీ ఎం బీసీ హాస్పిటల్ ఆస్తులను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. అలనాడు మిషనరీలు అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని విద్య వైద్య సదుపాయాలు ఉచితంగా అందించాలనే సర్వోన్నత లక్ష్యంతో ఏర్పాటు చేస్తే ఇప్పుడు కొందరు అన్యాయంగా అక్రమంగా వాటిని క్రయ విక్రయాలు చేస్తున్నారని, ఎవరైనా అలా చేస్తే అవి చెల్లవని తెలిపారు,

42 వ వార్డు ఇన్చార్జ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ సి ఏ ఎం స్కూల్ వలన అనేక ముస్లిం మైనారిటీలు విద్యను అభ్యసించారని, మరలా ప్రభుత్వం జోక్యం చేసుకొని స్కూల్ ను పునరుద్ధరించాలని, స్కూలు స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కలెక్టర్ కోరినట్లు తెలిపారు. అడ్వకేట్ సుధీర్ మాట్లాడుతూ డ్రగ్స్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా సిఎఎం స్కూల్ తయారైందని ప్రభుత్వం జోక్యం చేసుకొని వందల సంవత్సరాల చరిత్ర గల ఆస్తులను కాపాడాలని కోరారు.కార్యక్రమంలో బాప్టిస్ట్ నాయకులు ఆశీర్వాదం, అజయ్ భాస్కర్, సక్సేనా, అడ్వకేట్ సుధీర్, సుమన్ పాల్గొన్నారు

ఆర్‌టిసి బస్ ఢీకొని విద్యార్థి మృతి



ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఆర్‌టిసి బస్ ఢీకొని పులి కిరణ్ (12) అనే విద్యార్థి మృతి చెందిన ఘటన సోమవారం ఇందుకూరుపేట మండలం గంగపట్నం వేపచెట్ల డెక్కలకు వద్ద చోటుచేసుకుంది. స్థానిక ఎస్‌సి నగరానికి చెందిన పులి కిరణ్ రెడ్డి వివరాల మేరకు.. వేపచెట్ల ఎస్‌సి కాలనీకి చెందిన సోదరులు పులి కార్తీక్, పులి కిరణ్ సైకిల్ టైర్ పంచర్ వేయించుకునేందుకు గంగపట్నం వైపు బయలుదేరారు. వేపచెట్లదిబ్బ మలుపు వద్ద వెళ్తుండగా వారి సైకిల్‌ను వెనుక నుంచి వచ్చిన బస్సు ఢీకొట్టింది. బస్సు వెనుక చక్రం కిందపడిన కిరణ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ దుర్ఘటనతో కిరణ్ తల్లిదండ్రులు కేసరిన కన్నీరు మున్నీరయ్యారు. మొత్తం ప్రాంతం విషాదఛాయలో మునిగిపోయింది. ఈ ఘటనపై కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సత్వరంగా స్పందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే రూ.20వేల ఆర్థిక సహాయాన్ని టిడిపి మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ రెడ్డి ద్వారా కుటుంబానికి అందజేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి పంచనామా పూర్తి చేసి, మృతదేహాన్ని నెల్లూరు పెద్ద ఆస్పత్రికి తరలించారు.

ఇనాం భూముల పరిశీలన

ప్రజాశక్తి-సంగం : సంగంలో దేవాదాయ సర్వీస్ ఇనామ్ భూములను దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. ఇనామ్ భూములకు సంబంధించిన రికార్డుల గురించి రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో దేవాలయాల్లో సేవలు అందించేవారికి జీవనాధారం కోసం సర్వీస్ ఇనామ్ భూములు ఇచ్చేవారని, ఇనామ్ అబాలిషన్ యాక్ట్ ప్రకారం కొంత పట్టాలు కూడా ఇచ్చారని తెలిపారు. అయితే సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు 1913 ఆఫ్ 16 యాక్ట్ ప్రకారం ఆ పట్టాలను రద్దు చేయాలని ఆదేశాలు వచ్చినందున, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై సర్వే నిర్వహిస్తోందని వివరించారు. ఈ సర్వేలో భాగంగా, జిల్లాలో మొత్తం 12మండలాల్లో సర్వీస్ ఇనామ్ భూములను గుర్తించినట్లు, ఇవి సుమారు 300కు పైగా ఎకరాలు ఉన్నట్లు ఆయన తెలియజేశారు. ఈ భూములన్నింటినీ మండల రెవెన్యూ అధికారి, జిల్లా దేవదాయ శాఖ అధికారి సంయుక్తంగా తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఆదేశాల్లో భాగంగానే, ఈరోజు సంగం శివాలయం దేవస్థానంకు సంబంధించిన భూములను తహశీల్దారు, వారి సిబ్బందితో కలిసి పరిశీలించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఇఒ రఘురామయ్య, ఆర్‌ఐ సల్మా, సర్వేయర్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

నేడు పెన్నపర్ల ఆటలపోటీలు

ప్రజాశక్తి-కావలి : తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పెన్షనర్స్ డేను పురస్కరించుకొని మంగళవారం పెన్షనర్లకు క్రీడా పోటీలు నిర్వహించబడునని సంఘ అధ్యక్షులు ఐజాల రమణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలు ఉదయగిరి రోడ్డులోని పోలీస్ పెట్రోల్ బంకు పక్కన ఉన్న మినీ స్టేడియంలో ఉదయం 9 గంటలకు నిర్వహించబడనున్నారు. కావున పెన్షనర్లందరూ ఈ క్రీడా పోటీల్లో పాల్గొనాలని తెలియజేశారు.

ఘనంగా సినీనటి సావిత్రి జయంతి



ప్రజాశక్తి - కావలి : సినీనటి సావిత్రి జయంతి సందర్భంగా సోమవారం స్థానిక వంగపిటి మోహన రంగా విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం ఎ.ఎం.సి డైరెక్టర్ కొప్పోలు లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవరకొండ శ్రీనివాసరావు, పసుపులేటి బాబూరావు, సాయి శ్రీధర్, హరిబాబు, పద్మావతీదేవి, వారి సన్నిహితులు, స్నేహితులు, అభిమానులు పాల్గొన్నారు.

హోంగార్డుకు ఎస్‌పి ప్రశంసలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న మానం వెంకటేశ్వర్లును జిల్లా ఎస్‌పి అజితా వేజెండ్ల అభినందనలు తెలిపారు. వెంకటేశ్వర్లు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు సోమవారం ఆతనిని అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. తమ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుకు ఉత్తమ ప్రశంసాపత్రం రావడంతో సిఐ గంగాధర్, ఎస్‌ఐలు జిలాని, సాయిప్రసాద్, వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపారు.

బంగారు కుటుంబాలకు రెడ్‌క్రాస్ భరోసా



ప్రజాశక్తి-కావలి : 42 గిరిజన కుటుంబాలను పి-4 పథకం కింద రెడ్‌క్రాస్ దత్తత తీసుకుంటున్న ట్లు కావలి రెడ్ క్రాస్ అధ్యక్షులు, ఆర్‌డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణ తెలిపారు. సోమవారం రెడ్‌క్రాస్ భవనంలో ఆర్‌డిఒ మాట్లాడుతూ కావలి పట్టణ శివార్లలోని చెరువు కట్ట గిరిజన సంఘంలో స్థానిక వార్డు సచివాలయ సిబ్బందితో కలసి రెడ్‌క్రాస్ పాలక మండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్ బృందం సర్వే చేసి 42 కుటుంబాలను గుర్తించిందన్నారు. అందులో 10 కుటుంబాల్లోని యువతులకు కుట్టు శిక్షణ, లేదా ఇతర నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని, 30 కుటుంబాలలోని విద్యార్థులకు విద్యాపరమైన శిక్షణ, పాఠశాలకు వెళ్లేందుకు సైకిళ్లను అందజేస్తామని, ఐదుగురు ఒంటరి వృద్ధ మహిళలకు ప్రతినెలా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐదుగురు వద్ధ మహిళలకు రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ విభాగం కన్వీనర్ జనిగర్ల మనోహర్ సమకూర్చిన బియ్యం, నిత్యావసర సరకులు, కూరగాయలు అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్‌ను ఆర్‌డిఒ అభినందించారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, చైర్మన్ డి.రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి, పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు.

అగ్నిప్రమాద కుటుంబానికి సాయం



ప్రజాశక్తి-కలిగిరి : పడమర గుడ్లదోన పంచాయతీలోని ఎస్‌సి కాలనీలో నివసించే బుట్టి శ్రీనివాసుల ఇంటిలో జరిగిన షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమై, బట్టలు, గృహోపకరణాలు సహా అన్ని వస్తువులు బూడిదయ్యాయి. ఈ దుర్ఘటన విషయం స్థానిక నాయకులైన రాధాకృష్ణ రమేష్ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలియజేయగా ఎంఎల్ఎ వెంటనే స్పందించారు. అపదలో ఉన్న కుటుంబానికి తక్షణ సహాయంగా, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.10వేల ఆర్థికసాయం అందించారు. ఈ సహాయాన్ని స్థానిక నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఆపదలో వెంటనే స్పందించి సహాయం అందించిన ఎంఎల్ఎ కాకర్ల సురేష్ బాధిత కుటుంబం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

కోటి సంతకాల సేకరణ



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను నిరసిస్తూ వైసిపి ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో సోమవారం ముమ్మరంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో పట్టణ అధ్యక్షులు నాగులపాటి ప్రతాప్ రెడ్డి సూచనలతో వైసిపి నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. 1వ వార్డు ఇన్‌ఛార్జి నందా బ్రహ్మోనాయుడు, కోటంరెడ్డి సుబ్బారెడ్డి, మహేష్, నాగరాజు, పెంచలస్వామి, బాలరాజు, శేఖర్, అశ్విని, జ్యోతి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

గుండెపోటుతో విద్యుత్ షిఫ్ట్ ఆపరేటర్ మృతి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ / ఎఎస్‌పేట : ఆత్మకూరు పట్టణంలోని 23వ వార్డు నెల్లూరుపాలెం ముస్లిం వీధికి చెందిన షేక్.షఫీ (41) గుండెపోటు మృతి చెందారు. స్థానికుల వివరాల మేరకు.. ఎఎస్‌పేట మండలంలోని దూబగుంట గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. 6వ తేదీ ఉదయం విధులకు వెళ్లిన షఫీ రాత్రి విధుల్లో ఉండగా అకస్మాత్తుగా అస్తవస్థకు గురై కింద పడిపోగా అదేగ్రామంలో ఆర్.ఎం.పి. వైద్యుడి వద్ద ట్రీట్‌మెంట్ తీసుకున్నాడు. 7వ తేదీ ఉదయం స్పృహలో లేకుండా పడిపోయి ఉండగా వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారంగా అంబులెన్స్ సహాయంతో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతి చెందాడని ఆయన బంధువులు తెలియజేశారు.

విత్తనచట్టంపై వ్యతిరేకంగా రైతుల నిరసన



రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కేంద్రం తెస్తున్న విత్తనచట్టం-2025 రైతులకు ఆమోదయోగ్యంగా లేదని ఏపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్కు కృష్ణప్రసాద్ సోమవారం ఆత్మకూరు మున్సి పల్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంప్రదాయంగా రైతులు వాడుతున్న స్థానిక విత్తనా లకు ముప్పు ఏర్పడుతుందని, కార్పొరేట్ విత్తనా విక్రయానికి మార్గం సుగమం చేసేలా చట్టాలు ఉన్నాయన్నారు. పంటలను నిల్వ చేసే ఎఫ్.పి.ఒ. గోదాములు భవిష్యత్తు పై కేంద్రం స్పష్టత ఇవ్వలేదని, ఈ చట్టం 1990 డంకెల్ ప్రతిపాదనలకంటే కూడా నష్టదాయకమని పేర్కొన్నారు. విద్యుత్ సంస్కరణ చట్టం మరి హానికరమైం దని రైతు సంఘ నాయకులు వివరించారు. స్మార్ట్ మీటర్ల వల్ల ఇప్పటి వరకు లభిస్తున్న రాయితీలు రద్దయ్యే ప్రమాదముందని, 9కోట్ల మంది రైతుల వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు తప్పనిసరి చేస్తుండటం రైతాంగాన్ని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. విద్యుత్ సరఫరా రంగంలో ప్రయివేటు వ్యక్తులను దించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ రైతులకు చదువు తక్కువగా ఉండటంతో ఆన్‌లైన్‌లో సూచనలు, అభిప్రాయాలు కోరడం ప్రజాస్వామికరీతి చర్య అని రైతు సంఘాలు అన్నారు. వెంటనే ఈ చట్టాలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 500 రైతు సంఘాలు ఆల్ ఇండియా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం సమక్షంలో ఈ బిల్లుల ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో జిల్లా రైతుసంఘం సహాయ కార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్, మండల అధ్యక్షుడు కృష్ణ మోహన్, ప్రజాసంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, కౌలు రైతుసంఘం నాయకులు పెంచలయ్య, పురపాలక సంఘ నాయకులు వెంకట్రావు, పట్ణ రైతుసంఘం నాయకులు శ్రీనివాసులు రెడ్డి, విజయ్ కుమార్, వెంకటే శ్వర్లు, చెరువు లోతట్టు భూముల పరిరక్షణ కమిటీ అధ్యక్షురాలు హజరత్తమ్మ, సిఐటియు నాయకులు నాగేంద్ర, యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రామయ్యకు న్యాయం దక్కేనా..?

- 75 ఏళ్ల వృద్ధుని గోడును వినని అధికార యంత్రాంగం
- 6ఏళ్లుగా మండల పరిషత్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు



కార్యాలయం ఎదుట కూర్చొని నిరసన తెలుపుతున్న రామయ్య

ప్రజాశక్తి ఇందుకూరుపేట

రావూరు గ్రామానికి చెందిన 75ఏళ్ల బాలకొమ్ము రామయ్య తనకు రావాల్సిన జీతం కోసం ఆరు సంవత్సరాలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా.. ఇప్పటి వరకూ న్యాయం దక్కలేదని ఆవేదనతో మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. 2018 - 19 సంవత్సరంలో రావూరులోని డంపింగ్ యార్డ్ వద్ద నెలకు రూ.6వేల వేతనానికి ఏడాది రోజుల పాటు పని చేశాను, మొత్తం రూ.72వేలు ఇప్పటికీ రావలేదని వెంకటేశ్వర్లు బాధ వ్యక్తం చేశారు. "అప్పటి రావూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి మంజుల తనచేత పని చేయించుకుని, తర్వాత ఇస్తాను అని చెప్పి దాటవేస్తూ వచ్చే తరువాతి తనను తిరగనివ్వలేదు" అంటూ కన్నీళ్లు పెట్టుకున్నాడు. అనేకసార్లు ఆధార్, పాస్‌బుక్ తీసుకెళ్లినా ఒక్క రూపాయి కూడా అకౌంట్‌లో పడలేదని రామయ్య వాపోయాడు. పాస్‌బుక్ తీసుకెళ్లారు డబ్బులు ఎప్పుడు పడతాయో చెప్పలేదు అడిగితే దాటవేస్తున్నారని అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రస్తుతం ఉన్న ఎంపిడిఒ నాగేంద్రమ్మను కలిసి గోడు చెప్పినా.. రూ.10వేలు ఇప్పిస్తాను" అన్న మాట తన హృదయాన్ని బాధించిందని వృద్ధుడు వాపోయాడు. "ఏడాది పని చేసాను.. తనకు రావాల్సింది రూ.72 వేలు అని, ఇది తన హక్కు అని, తనది భిక్ష అడిగే వయస్సు కాదు" అని కన్నీటి పర్యంతం అయ్యాడు. ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ఒంటరిగా కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న 75యేళ్ల రామయ్యను చూస్తే మనిషిన్నా బాధ పెద్దగ కనిపిస్తోంది. వృద్ధుడికి రావాల్సిన మొత్తం వెంటనే చెల్లించి, సంబంధితులపై విచారణ జరపాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఆక్రమణలు తొలగించండి సారూ..



తమ గోడును వెళ్లబోసుకుంటున్న బాధితులు

ప్రజాశక్తి-కావలి

శోభనా సాయిసుస్మిత అనే మహిళ తన స్థలంలో అక్రమంగా నిర్మించిన బిఎస్‌ఎన్‌ఎల్ భవనాన్ని తొలగించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసింది. ఆదేవిధంగా ఆదే స్థలానికి ఎదురుగా కావలి రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న రాజేంద్ర అనే కానిస్టేబుల్ అతని అనుచరులతో అక్రమంగా విజిలెన్స్ షాపు నిర్మించాడని ఆరోపిస్తూ, సదరు విజిలెన్స్ షాపును తక్షణం తొలగించాలని కోరుతూ మరో ఆర్జీని జిల్లా కలెక్టర్‌కు సంబంధిత అధికారులకు (గ్రీవెన్స్) దే సందర్భంగా అందజేసింది. తన స్థలంలో కాకు స్థలం ముందు అక్రమంగా నిర్మించి ఉన్న బిఎస్‌ఎన్‌ఎల్ భవనాన్ని విజిలెన్స్ కొట్టును తొలగించి తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తన స్థలానికి అడ్డంగా ఉన్న ఆక్రమణలను తొలగించే విధంగా తనకు న్యాయం చేయాలని తెలియజేసింది.

భూముల క్రమబద్ధీకరణకు ఉత్తర్వులు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో సాదాబైనామా ద్వారా కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ తెలియజేశారు. 15 జూన్ 2024 ముందు అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేసిన అన్ని వ్యవ భూములను క్రమబద్ధీకరించుటకు ఫారం 10నమూనాను 2027 డిసెంబర్ 31లోపు సమీప సచివాలయం లేదా మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసిన నాటి నుండి 90రోజుల్లో దరఖాస్తులు పరిష్కరించబడునని తెలిపారు. సన్నకారు రైతులు మాగాణిఎ 1.25, మెట్ట ఎ 2.50 చిన్న కారురైతులు మాగాణి ఎ 2.50, మెట్ట 5ఎకరాల రైతులకు స్టాంప్, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయించబడుతుంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



బ్యాగులు అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఎంఇఒలను కలిసిన యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల విద్యాశాఖ అధికారులను యుటిఎఫ్ నూతన కార్యవర్గం కలిసి బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయంలో ఇరువురు కలిసి వారు మాట్లాడుతూ ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల సమావేశంలో ఉదయగిరి మండల శాఖ అధ్యక్షులు అరవ సురేష్, ప్రధాన కార్యదర్శి షేక్ హనీఫ్ కార్యవర్గ సభ్యులు మండల విద్యాశాఖ అధికారులు టి.వెంకటేశ్వర్లు, తోటా శ్రీనివాసులు వారికి అభినందనలు తెలిపారు. అనంతరం వారు విద్యాశాఖ అధికారులతో సమావేశమై ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ కంబాల చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ వితరణ



పాఠశాలకు కంప్యూటర్ వితరణ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కంపసముద్రం ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన దాత గోపవరం కాంతా రెడ్డి కంప్యూటర్, ప్రింటర్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు పాఠశాల అవసరాలను గుర్తించి సహాయ సహకారాలను అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది దాతను శాలువాలతో ఘనంగా సత్కరించి పాఠశాల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

జిఒ 36ను అమలు పరచరూ..



నిరసన వ్యక్తం చేస్తున్న పిఎసిఎస్ సిబ్బంది

ప్రజాశక్తి-ఉదయగిరి

జి.ఒ. నెంబర్ 36ను వెంటనే అమలుపరిచి 2019 - 2024 తాలూకా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలు చేసి, అప్పటి వరకు మధ్యంతర భృతి ఇవ్వాలని కొట్లాడుతున్న పిఎసిఎస్ సిబ్బంది డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పిఎసిఎస్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఎదుట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ పిలుపుమేరకు నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కొటాలపల్లి పిఎసిఎస్ పరిధిలోని కమ్మవారిపాలెం, నందిపాడు, వరికుంటపాడు, బోదవాడ, మారం రెడ్డి పల్లి సిఇఒలు సొసైటీ సిబ్బంది నిరసన చేపట్టగా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సిబ్బంది మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు తెలిపారు ప్రభుత్వం (గ్రాట్యుటీ సీలింగ్) విధించి రూ.2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారని, (గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు చేయాలన్నారు. సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచి, ఉద్యోగులకు రూ.5 లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా ను కల్పించి, ఉద్యోగి సర్వీస్ లో మరణిస్తే ఆ కుటుంబం ఆధారము లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలన్నారు. 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులందరినీ పర్మనెంట్ చేసి, వారికి కూడ హెచ్.ఆర్.పాలసి అమలు చేసి అనేక సంఘాలలో ఉద్యోగుల జీతాలను డ్యూటు పద్దులలో ఉంచడం కాదని ఉద్యోగుల డ్యూటు పద్దులను రద్దు చేయాలన్నారు. కెపాసిటీ టు పే నిబంధనలకు సంబంధం లేకుండా ఉద్యోగుల జీతభత్యాలను డిఎల్‌ఎస్‌ఎఫ్ ద్వారా నిరవధికంగా చెల్లించాలన్నారు. అనంతరం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఉత్సవ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ షేక్ మాజీహా, బ్యాంక్ సిబ్బంది, సొసైటీ సిఇఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో వసతుల్లేవ్..



ఆర్‌డిఒకు సమస్యలను వివరిస్తున్న ఎస్.మల్లి

ప్రజాశక్తి-కావలి

సాంఘిక సంక్షేమ హాస్టళ్లల్లో వసతులు కల్పించక పోవడం తగదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో కావలి ఆర్.డి.ఒ. కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఆర్.డి.ఒ. ఎం. సన్నీ వంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడుతూ మన జిల్లాలో 150 సంక్షేమ ఎస్‌సి హాస్టల్స్ ఉండగా మొత్తం తీసివేయగా, 65 సంక్షేమ హాస్టల్స్ మిగిలాయని తెలిపారు. కేవలం వసతులు కల్పించక పోవడం, బడ్జెట్ ఉన్నప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం వలన వసతులు కల్పించలేక పోతున్నారని తెలిపారు. కొన్ని హాస్టల్స్‌లో దోమల నివారణకు కిటికీలకు మెస్‌లు, కిటికీలు లేక పోవడం, బాత్ రూములలో తలుపులు లేకపోవడం, తాగడానికి మినరల్ వాటర్ కల్పించక పోవడం వసతులు లేకపోవడం వలస సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చలికాలం దుప్పట్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అన్ని వసతులతోటి సంక్షేమ హాస్టళ్ళను తయారు చేయాలని తెలిపారు. అల్లూరు, దగదర్తి మండలాల్లో ఒక్క హాస్టల్ కూడా లేకపోవడం బడుగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆర్‌డిఒ మాట్లాడుతూ చలికాలం బెడ్‌షీట్‌లతో పాటు అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. పైఅధికారుల వద్దకు సమస్యలను తీసుకొని వెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కమతం బాబు, జరుగుమల్లి విజయరత్నం, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశం



మాట్లాడుతున్న జి.గంగాధర్

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ నూతన కౌన్సిల్ సమావేశంను జిల్లా కార్యదర్శి, ఎన్నికల అధికారి జి గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల యుటిఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీలో గౌరవ అధ్యక్షులుగా షేక్ జిలాని పాషా, అధ్యక్షులుగా షేక్.ఫయాజ్ అలీ, అసోసియేట్ అధ్యక్షులుగా ఈ.శ్రీనివాసులు, ఆర్.యశోదమ్మను, ప్రధాన కార్యదర్శిగా ఈ.వెంకటరాజా, కోశాధికారిగా జి రవీంద్రను ఎన్నుకొన్నారు. అదేవిధంగా జిల్లా కౌన్సిలర్ మెంబర్లుగా జి.సుబ్బయ్య, ఎస్‌డి.ఖాజా రహంతుల్లా, ఎస్.కె. అఫ్జల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండల కార్యదర్శిగా ఎం.వాసు, ఎస్.కె.మౌలాలీ, బి.శ్రీనివాసులు, షేక్.విక్రమ్, రాహుల్, ఎం.పెంచల లక్ష్మీ ఎన్నికయ్యారు. మహిళా కార్యదర్శులుగా కె.ఉమా, పి.తబితా రాణి, కే.అనిత, ఎం. హెచ్. టి. సుల్తానాను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అధ్యక్షులు, ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియపరుస్తూ, ఉపాధ్యాయుల అభివృద్ధికి దోహదపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పదవులు పొందిన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అర్హులకు ఇళ్లు మంజూరు

ప్రజాశక్తి-సంగం

ఇల్లు లేని పేదవాళ్లకు ఇల్లు మంజూరు చేయాలని ఆర్.ఎం.పి.ఐ. భారత విప్లవ మార్క్సిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ మెంబర్ తొగతారి లెనిన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇల్లు లేని వారికి నివాస స్థలాలను ఇల్లు ఉన్నవారికి బ్యాంకులు లోన్లు మంజూరు చేస్తానని చెప్పిందన్నారు. హౌస్ హోల్డింగ్ మ్యాప్‌ను ప్రవేశపెట్టిందని తెలిపారు. దాంట్లో ఉమ్మడి కుటుంబ సభ్యులందరూ మ్యాపింగ్‌లో ఉన్నారన్నారు. దాని ప్రకారం ఇల్లు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మనోహర్, అనీలు, ఎస్కే బాబా తదితరులున్నారు.



నిఘా కాస్తున్న పోలీసు

జాతీయ రహదారిపై పోలీసుల నిఘా

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మున్సిపల్ పరిధిలోని 67వ నెంబరు నెల్లూరు - ముంబాయి జాతీయ రహదారిపై పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఆత్మకూరు పట్టణ పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనలో భాగంగా ఎలాంటి అరాచక శక్తులు పట్టణంలోనికి ప్రవేశించకుండా గ్రామ పొలిమేరలో హెడ్ కానిస్టేబుల్ జేమ్స్ ఇతర సిబ్బంది ప్రత్యేక ఈ నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. అధికారుల ఆదేశాల మేరకు పట్టణ పరిరక్షణ చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ జేమ్స్ తెలిపారు.



హాస్పిటల్ ప్రాంగణంలో యేపుగా పెరిగిన చెట్లు

విషసర్పాలతో బెంబేలు..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆవరణమంతా కంపచెట్లతో, దిత్వా తుపాను ప్రభావంతో ఖాళీ ప్రదేశం అంతా మురుగు నీటితో నిండి, విష సర్పాలు అటువైపు సంచరిస్తూ ఉన్నాయని, హాస్పిటల్‌కు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురు ఆవేదన చెందుతున్నారు. రాత్రి సమయాల్లో హాస్పిటల్‌కి వెళ్లాలంటే భయంగా ఉంటుందని, పత్రికా ముఖంగా వాపోయారు. కావున ఈ విషయాన్ని నాయకులు ఎవరైనా దాతలు తమవంతుగా సహాయ సహకారాలు అందించి అక్కడ ఉన్నటువంటి ఖాళీ ప్రదేశాన్ని బాగు చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

విభజనలో ఉదయగిరికి అన్యాయం



వినతిపత్రం అందజేస్తున్న సంఘాల నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి

రెవెన్యూ డివిజన్‌ల పునర్విభజనలో ఉదయగిరి అసెంబ్లీ నియోజక వర్గానికి అన్యాయం జరిగిందని, తమ అభ్యంతరాన్ని పరిగణనలోకి తీసుకుని ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని 8 మండలాలను కలిపి ఉదయగిరి రెవెన్యూ డివిజనుగా చేయాలని వివిధ సంఘాల నాయకులు కోరారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా వారు స్థానిక తహశీల్దారుకు అందించిన వినతి పత్రంలో ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషనుకు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జిల్లాల, రెవెన్యూ డివిజన్ల పునర్విభజన నోటిఫికేషనులో ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి మరోసారి అన్యాయం జరిగిందన్నారు. అమరావతి వలె చారిత్రక ప్రసిద్ధి చెందిన ఉదయగిరి ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు పాలించిన రాచనగరమని, పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గమని వారు గుర్తుచేశారు. నెల్లూరు జిల్లాలో విస్తీర్ణంలో అతిపెద్ద నియోజక వర్గమైన ఉదయగిరి 100 కిలోమీటర్ల వరకు 8 మండలాలుగా విస్తరించి వుందన్నారు. ఈ నియోజక వర్గంలో దాదాపు 3.5 లక్షల జనాభా కలిగి రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన నియోజకవర్గమని తెలిపారు. ఎలాంటి సాగునీటి వసతికి నోచుకోని జిల్లాలోని ఏకైక మెట్ట నియోజకవర్గం మని పేర్కొన్నారు. వెనకబడిన ఉదయగిరి నియోజకవర్గాన్ని దాని చుట్టూ పక్కల ఉన్న మెట్ట మండలాలను కలిపి వెనుకబడిన జిల్లాగా ప్రకటించి కేంద్రప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేయమని గత ఆరేళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ప్రజా ఉద్యమాన్ని నడుపుతున్నా గత ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు. ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో తమ ఉద్యమాన్ని పరిగణించలేదని ఇదే విషయం మంత్రి నారా లోకేష్ యువగళం యాత్ర సందర్భంగా ఉదయగిరి ప్రాంతంలో పర్యటించినపుడు విన్నవించామని తగిన న్యాయం చేస్తామని హామీనిచ్చి తుంగలో తొక్కారని వారు ఆరోపించారు. తమకు జరిగిన అన్యాయాన్ని కూటమి ప్రభుత్వం జిల్లాల పునర్విభజనకు నియమించిన మంత్రివర్గ ఉపసంఘానికి విన్నవించామని అయినా తమకు న్యాయం జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని భావించామని, పాలన ప్రజలకు చేరువచేస్తారని ఆ ఆశించామని, ఇందుకు విరుద్ధంగా ఉదయగిరి నియోజకవర్గంపై ప్రభుత్వం చిన్నచూపు చూడడం సమంజసం కాదన్నారు. తమ నియోజక వర్గమంతటి జనాభా ఉన్న ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించి, ఈ నియోజక వర్గాన్ని కనీసం రెవెన్యూ డివిజన్‌గా కూడా చేయక పోవడం ఈప్రాంతం పట్ల ప్రభుత్వం నిర్దయగా వివక్ష చూపడమేనని తాము భావిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డివిజన్‌లో పునర్విభజనలో తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని, ఉదయగిరిని రెవెన్యూ డివిజన్‌గాగా ప్రకటించాలని జనవిజ్ఞాన వేదిక, ఓపూర్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల సంఘం, ఉదయగిరి డెవలప్‌మెంట్ ఫోరం తరపున ఖాజా, జీలాని, గౌస్, దస్తగిరి అహ్మద్, జమీర్, మజీద్‌లు డిమాండు చేశారు.



మాట్లాడుతున్న ఆర్‌డిఒ పావని

ఆర్‌డిఒ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిని బి.పావని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కార్యాలయంలో బిఎల్‌ఒలతో ఓటర్ల జాబితాల సమగ్ర సవరణ (ఎస్. ఐ. ఆర్) పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆర్‌డిఒ మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా వారికి కేటాయించిన ఏరియాలలో త్వరితగతన ఓటర్ల జాబితా పనిని పూర్తి చేయాలని, ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా, రోజువారి పనిని సమయ పాలన పాటిస్తూ, నిర్వహించాలని తెలియజేశారు. అదేవిధంగా ఓటర్ల జాబితా అనుసరించి మండల స్థాయిలో గ్రామాలలో ఎంతమంది బిఎల్వోలు అవసరమో, అంతమంది అధికారులను సమకూర్చుకోవాలని స్థానిక తహశీల్దారు అనిల్‌కుమార్ కు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, సీనియర్ అసిస్టెంట్, డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మస్తాన్‌వలీ, ఎఎస్‌ఒ, విఆర్‌ఒలు, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.